ఆటో బోల్తా.. వ్యక్తికి గాయాలు

కురిచేడు: ఆటో అదుపుతప్పి బోల్తాపడి వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని పొట్లపాడు రోడ్డులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక శివాలయం వీధికి చెందిన దేవనబోయిన వెంకటేష్ తన ఆటోలో పొట్లపాడు వైపు నుంచి కురిచేడు వస్తున్నాడు. కాలువ వద్ద గల మలుపులో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. వెంకటేష్ కుడి కాలు విరిగింది. ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కేపీ సమీక్ష

మార్కాపురం: రాయవరం వద్ద 475 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ పనులు, రూ. 11 కోట్ల రూపాయలతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శనివారం సమీక్షించారు. వచ్చే ఏడాది సెప్టెంబరులో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు మార్కాపురం మెడికల్ కాలేజీలో ప్రారంభిస్తున్న దృష్ట్యా పనులను త్వరగా పూర్తిచేయాలని కాలేజీ నిర్మాణ పనులను చేపట్టిన మేఘా సంస్థ ప్రతినిధులకు సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా మెడికల్ కాలేజీని మంజూరు చేశారన్నారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. పాలకమండలి చైర్మన్ కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, స్థపతి ప్రసాద్, ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ అలీబేగ్, రాష్ట్ర సూక్ష్మ, మధ్య తరహా కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ కె క్రిష్ణ, పాలకమండలి సభ్యులు అర్జునరావు, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మురారి వెంకటేశ్వర్లు ఉన్నారు.


మెడికల్ కాలేజీలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేపీ

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సురేష్

యర్రగొండపాలెం: శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి పట్టువస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు సూరె వెంకట ప్రసాద్, జి.కృష్ణమూర్తి, జి.రమణారావు, ఆర్.నరసింహారావు, కె.హరీష్, పి.రవికుమార్, బి.విజయ్‌బ్రహ్మం, సూరె వెంకట రమేష్, ఐ.వి.సుబ్బారావు, ఐ.సత్యనారాయణ, పబ్బిశెట్టి శ్రీనివాస్, కందూరి కాశీనాథ్, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి తదితరులు పాల్గొన్నారు.


వాసవీ అమ్మవారికి పూజలు చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

నవరత్నాలతో పేదరికం లేని సమాజం

తర్లుపాడు: నవరత్నాల ద్వారా పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. శనివారం కలుజువ్వలపాడులో 61.80 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయం, ఆర్‌బీకే భవనాలను సర్పంచ్‌లు శిఖామణి, రమణారెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, నాయకులు మందా కొండారెడ్డి, వెలుగొండారెడ్డి, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిర హనుమారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. కంది వెంకటేశ్వరరెడ్డి, వెన్న వెలుగొండారెడ్డి, ఎ. వెంకటరెడ్డి, ఎస్. శ్రీనివాసులు, బి. వెంకటేశ్వరరెడ్డి, జి. తిరుపతిరెడ్డి, వై. వెంకటేశ్వరరెడ్డి, ఎం. శివారెడ్డి, వెంకటరావు, గురవయ్య, యోహాను, భూపాల్‌రెడ్డి, ఎం. వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, సామేలు, వైస్ సర్పంచ్‌లు దాస్, శిఖామణి, మురారీ వెంకటేశ్వర్లు, కె. సత్యనారాయణరెడ్డి, రామాంజనేయరెడ్డి, పెద్దమస్తాన్, ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు.


ఆర్‌బీకేని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ, ఎంపీపీ, జెడ్పీటీసీ

దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష


మాట్లాడుతున్న ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: దేశానికే ఆదర్శంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిలుస్తోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచితంగా మందులను అందించారు. మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, మేడా బద్రీనాథ్, కె. కృష్ణ, మయూరి ఖాశీం, సిరాజ్, దూదేకుల ప్రసాద్, రామలక్ష్మమ్మ, కమిషనర్ గిరికుమార్, డాక్టర్లు రాహుల్, సింధూజ, ఉదయ్‌కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, శ్రావణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

కొమరోలు(గిద్దలూరు రూరల్): జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో స్థానిక హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఇటువంటి మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రజలల్లో విశేష ఆధరణ అభిమానాన్ని చోరగొన్నదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటనాయుడు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనమంతా జగన్ వెంటే!


ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంట జనమంతా ఉన్నారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఉప్పలపాడు, ఎస్సీ కాలనీలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 71 మంది మహిళలకు ఇళ్ల పట్టాల పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఎంపీడీఓ పి. శ్రీకృష్ణ, ఈఓఆర్డీ కృష్ణ, ఏపీఓ వెంకటరావు, ఏఈ శ్రీకాంత్, వీఆర్వో సుబ్బారావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జి. శ్రీనివాసులు, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, ఫిరోజ్, గూడూరి వినోద్ పాల్గొన్నారు.

పోలీసుల ర్యాలీ

గిద్దలూరు రూరల్: పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐ దేవప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల త్యాగఫలాలను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు. గిద్దలూరు, కొమరోలు, రాచర్ల ఎస్సైలు మహేష్, సుబ్బరాజు, అజిత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: పోలీసుల త్యాగాలను మరువలేమని పట్టణ ఎస్సైలు కోటేశ్వరరావు, సువర్ణ, రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై కృష్ణ, ఏఎస్సై వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ ర్యాలీ

పొదిలి: పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా శనివారం ఎస్సై వెంకట సైదులు ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. పెద్ద బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. కల్లం సుబ్బారెడ్డి, చైర్మన్ ముప్పల పార్థసారధి, గూడూరి వినోద్, వేమన వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

గృహంలో పట్టపగలు చోరీ

పొదిలి: విశ్వనాథపురంలోని శ్రీవెంకయ్యస్వామి ఆలయం సమీపంలోని ఓ గృహంలో శనివారం పట్టపగలే చోరీ జరిగింది. వివరాలు సాయి అనే వ్యక్తి కుటుంబం అక్కడ నివాసం ఉంటోంది. ఇంటికి తాళం వేసి, కుటుంబ సభ్యులంతా మండంలోని ఓబులక్కపల్లి గ్రామంలో జరుగుతున్న దసరా ఉత్సవాలకు వెళ్ళారు. ఉత్సవాలు ముగిసిన అనంతరం ఇంటికి వచ్చి చూడగా.. తలుపుల తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్ళి చూడగా బీరువా తలుపులు కూడా పగులగొట్టి ఉన్నాయి. బంగారు, వెండి వస్తువులతో పాటు, రూ.20వేల నగదు చోరీ జరిగిందని సాయి తెలిపారు.

ఉచిత కబడ్డీ కోచింగ్ సెంటర్ ప్రారంభం

పెద్దారవీడు: రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అండర్-17 కబడ్డీ కోచింగ్ సెంటర్‌ను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ పీ శ్రీనివాసులు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ పాఠశాలలో కబడ్డీ కోచింగ్ సెంటర్‌ను సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ కబడ్డీ జిల్లా స్థాయి కోచింగ్ సెంటర్ మన పాఠశాలకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు శిక్షణ పొంది రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అల్లు లక్ష్మీగోవిందరెడ్డి , పీడీలు దామోదరరెడ్డి, శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు డీలర్ వెంకటేశ్వరరెడ్డి, కాసు వెంకటరెడ్డి, బత్తుల సాలయ్య, మాజీ సర్పంచ్ అల్లు పెద్దఅంకిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీపై కేసు నమోదు

ముండ్లమూరు: మండలంలోని ఈదర గ్రామానికి చెందిన కాలవ ఆరోగ్యం ఇంట్లో చోరీ జరిగింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమర్ తెలిపారు. తన కుమార్తె గ్రామమైన బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెంకు వెల్లింది. తిరిగి వచ్చి ఇంటి తలుపు తీసి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడేసి ఉన్నాయి. ట్రంకుపెట్టె తాళం, బియ్యపు డ్రమ్ము తాళం తీసి ఉంది. అందులో ఉంచిన పదివేల రూపాయల నగదు, రెండు గ్రాముల ఉంగరం, టీవీ, మిక్సీ కనిపించలేదని ఫిర్యాదు చేసింది.

నేడు మానవత సంస్థ ప్రారంభం

దర్శి: మానవత సంస్థను ఆదివారం ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరాలు, ఉచిత మార్చురీ ఫ్రీజర్లు, శాంతి రథాలు, శాంతి ర్యాలీలు, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ధనిరెడ్డి వెంకటరెడ్డి, కోటాహనుమంతరావు, కేశవరెడ్డి,కొండేటి నరసింహారావు కలిసి పొదిలి మానవత స్వచ్ఛందసేవా సంస్థ సౌజన్యంతో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.